నేడు ప్రపంచ పర్యాటక ఉత్సవాలు

హరిత హోటల్‌లో ఫుడ్ ఫెస్టివల్

హనుమకొండ, సెప్టెంబర్ 25 :ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. పర్యాటకం-శాంతి అనే అంశంపై ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పర్యాటకంపై అవగాహన కల్పించడానికి ఏకో టూరిజం క్లబ్‌లను ఏర్పాటు చేశామని, మరిన్ని విద్యాసంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నాయని తెలిపారు. కాగా, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఫుడ్ ఫెస్టివల్‌తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ తెలిపారు. లిమిట్ లేని భోజనం పెద్దలకు రూ.750, పిల్లలకు రూ.500గా నిర్ణయించారన్నారు. అలాగే, పర్యాటక రంగంపై అవగాహన కోసం గురువారం హెరిటేజ్ వాక్, వ్యాసరచన పోటీలు నిర్వహించామని తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

పరకాల, సెప్టెంబర్ 26 : పరకాల ఆర్టీసీ డిపో పరిధిలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3నుంచి 4గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సూచనలు, ఫిర్యాదులు ఇవ్వొచ్చని పేర్కొన్నారు. 7382926174 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

నేడు పీఎఫ్ ఖాతాదారులతో సమావేశం

న్యూశాయంపేట, సెప్టెంబర్ 26 : ఈపీఎఫ్ ఖాతాదారులు, యాజమానులు, పింఛన్‌దారుల ఫిర్యాదులపై శుక్రవారం హనుమకొండ రాంనగర్‌లోని తిరుమల హేచరీస్‌లోని సమావేశం నిర్వహించనున్నారు. నిధి ఆప్కే నిఖత్‌లో భాగంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు పీఎఫ్ రీజినల్ కమిషనర్ ధానయ్య తెలిపారు.

నేడు రాష్ట్ర ఫొటో, వీడియాగ్రాఫర్స్ ఎన్నికలు

కాజీపేట, సెప్టెంబర్ 26 : కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం రాష్ట్ర ఫొటో, వీడియా గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు తూర్పాటి జగదీశ్వర్ తెలిపారు. ఇందులో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, ఖమ్మం జిల్లాల సభ్యులు పాల్గొననున్నట్లు తెలిపారు. బొమ్మల అశోక్ కుమార్, మోహన్, పిల్లి అనిల్ కుమార్, డేగల శ్రీధర్, రవి కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పరకాల, సెప్టెంబర్ 26 : వరుస వర్షాల నేపథ్యంలో పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో శ్రీనివాస్ అన్నారు. వెల్లంపల్లి గ్రామంలో వరి, పత్తి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈవో అహ్మద్ రజా పాల్గొన్నారు.

హక్కులను కాపాడడం అందరి బాధ్యత

దామెర, సెప్టెంబర్ 26 : బాలికల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంఈవో రాజేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం లింగాధారిత వివక్ష, లింగ సున్నితత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం బాలికల హక్కుల పరిరక్షణ కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యాయులు నవీన్‌కుమార్, రవీందర్, సుధ క్షణాదేవి, ఉమ, మహేశ్వర్, దేవేందర్, కోమల, రవీందర్ పాల్గొన్నారు.

హనుమకొండ : ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

సుబేదారి : నివాళులర్పిస్తున్న సీపీ అంబర్ కిశోర్‌ఝా

హనుమకొండ : ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కాజీపేట : సిద్ధార్థనగర్ చౌరస్తాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్


శాయంపేట : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నేతలు

ఐలమ్మకు ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసిన అధికారులు, నాయకులు
- ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, సెప్టెంబర్ 26 : వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.హంటర్‌రోడ్డులోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ మామిండ్ల రాజుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వుల్లెంగుల కొంరెల్లి, ఉపాధ్యక్షుడు నూతన కంటి బాబు, ప్రధాన కార్యదర్శి పతంగి సమ్మయ్య, కోశాధికారి సత్తు సోమయ్య, గౌరవ సలహాదారులు సదానందం, సొసైటీ బాధ్యులు చిట్యాల భిక్షపతి, ధర్మారం శోభన్, రాములు, భాస్కర్, దశరథం పాల్గొన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు జానకీరాములు, సల్వాజీ రవీందర్‌రావు, పరశురాములు, రమేశ్, అప్జల్, దేవి, పోలపల్లి రామ్మూర్తి, గండ్రకోట రాకేశ్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే, నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఫైనాన్స్ ఇన్‌చార్జి డైరెక్టర్ వీ తిరుపతిరెడ్డి, ఆపరేషన్ ఇన్‌చార్జి డైరెక్టర్ మధుసూదన్, సీజీఎంలు కే తిరుమల్‌రావు, కే కిషన్, రవీంద్రనాథ్, కేఎన్ గుట్ట, జాయింట్ సెక్రటరీ రమేశ్, డీఈ అనిల్ కుమార్, శ్రీధరాచారి, ఏఎస్ రమణారెడ్డి పాల్గొన్నారు. పోలీసు కమిషనరేట్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి సీపీ అంబర్ కిశోర్ ఝా నివాళులర్పించారు. డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, రవీందర్ పాల్గొన్నారు. కేయూ బీసీ సెల్ ప్రాంగణంలో ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన చాకలి ఐలమ్మ జయంతి సభ నిర్వహించారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పాలక మండలి సభ్యులు సురేశ్‌లాల్, రమ, సుదర్శన్, అనితారెడ్డి నివాళులర్పించారు. కాజీపేటలోని సిద్ధార్థనగర్ చౌరస్తాలో ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపక కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి పలువురు నివాళులర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్, గబ్బెట శ్రీనివాస్, ఎండీ అప్జల్, పాలడుగుల శివకుమార్, మిట్టపల్లి రవీందర్, చాంద్‌పాషా, సమ్మయ్య, సురేందర్, భగవాన్, రజక సంఘం నాయకులు తిరుపతి, భిక్షపతి, నాగెల్లి సమ్మయ్య, రాములు, సంపత్, యాదగిరి, వెంకటరాజ్యం, సారంగపాణి, రామస్వామి, సదానందం, రమేశ్, రాజు, శివశంకర్, వెంకన్న పాల్గొన్నారు. చింతగట్టు క్యాంప్‌లోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో వెహికిల్ ఇన్స్పెక్టర్లు కిశోర్‌బాబు, రమేశ్‌రాథోడ్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆత్మకూరు ఎంపీపీఎస్‌లో హెచ్ఎం పెండెం రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహస్వామి, కిరణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బీ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ మల్లయ్య, విజయ పాల్‌రెడ్డి పాల్గొన్నారు. కమలాపూర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కొడెపాక రవీందర్, వైనాల సాంబయ్య, మిరుపూరి విజయ్, దొడ్డిపాటి సారయ్య, కొలిపాక సురేశ్, ముప్పు కొంరయ్య, అయిలయ్య, రాజేందర్, రావుల సమ్మయ్య, సాంబయ్య పాల్గొన్నారు. శాయంపేటలో స్వీట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు జాలిగపు అశోక్, నడిగొట్టు రాజమౌళి, పున్నం సదానందం, నడిగొట్టు సాంబయ్య, కొత్తపెల్లి రవీందర్, పైండ్ల రమేశ్, చేరాలు, పరమేశ్, తిరుపతి, కిరణ్, రంజిత్, అరవింద్, అఖిల్, అశ్విత్ పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిందం రవి, రమేశ్, రాజేందర్, చిరంజీవి, రాజయ్య, భిక్షపతి, వెంకటరమణ, వీరన్న, తిరుపతి పాల్గొన్నారు.


న్యూశాయంపేట : మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య, చిత్రంలో కలెక్టర్లు, మేయర్, ఎమ్మెల్యేలు

హసన్‌పర్తి : నివాళులర్పిస్తున్న రవాణాశాఖ అధికారులు

ఆత్మకూరు : కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

VAAGDEVI PHARMACY COLLEGE
BOLLIKUNTA, WARANGAL - 506005
(AUTONOMOUS)
(Approved by PCI, Affiliated to JNTU, Hyderabad)
Mobile No. 7799096969 & 8886536969

NOTIFICATION FOR
B.PHARMACY, M.PHARMACY & PHARM.D.
B-CATEGORY SEATS FOR THE ACADEMIC YEAR 2024-25

Applications are invited from eligible candidate for the following courses under category B seats for the academic year 2024-25.

Courses Offered		College Code
B.Pharmacy	M.Pharm Pharmaceutical Analysis	VGPC
Pharm D.	M.Pharm Regulatory Affairs	
M.Pharm Pharmaceutics	M.Pharm Pharmacology	

Applications can be obtained from the college on all working days between 10 AM to 5 PM Filled in applications shall be submitted on or before 05-10-2024. Admissions will be made as per the guidelines issued by the Government of Telangana & JNTUH from time to time.

Sd/- Ch. Devender Reddy
Secretary & Correspondent
Date : 26-09-2024

జీపీ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం

'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పంచాయతీ కార్యదర్శి కిశోర్

ఐనవోలు, సెప్టెంబర్ 26 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వాటర్ ప్లాంట్‌ను గురువారం సాయంత్రం పునఃప్రారంభించారు. ఆదివారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'జీపీ వాటర్ ప్లాంట్‌ను తెరిపించరూ..!' అనే శీర్షికన వార్త ప్రచురితం అయింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి కిశోర్ వాటర్ ప్లాంట్‌ను మరమ్మతులు చేయించారు. దీంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రహ్మత్ నగర్ కాలనీవాసుల ఆందోళన

కాజీపేట, సెప్టెంబర్ 26 : కాజీపేట పట్టణం 62వ డివిజన్ పరిధిలోని రహ్మత్ నగర్ కాలనీ మీదుగా ఎఫ్‌సీఐ గుండా మురుగునీరు పోకుండా అడ్డుకోవడంతో కాలనీ వాసులు ఆందోళనకు దిగిన ఘటన గురువారం జరిగింది. మున్సిపల్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాలనీ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో ముగురు నీరు నిల్వ ఉండడంతో తాగునీటి బోరు, బావులు కలుషితమతున్నాయని, దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడం లేదని తెలిపారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎండీ నజీరుద్దీన్, కవిత, సునీత, రాణి, నళిని, నిర్మల తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమం

- వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభ
- హరిత హోటల్‌లో బీసీ ముఖ్య నాయకుల సమావేశం

సమావేశమైన బీసీ నాయకులు

హనుమకొండ, సెప్టెంబర్ 26 : తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ అన్నారు. ఇందుకోసం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. గురువారం నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో బీసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ కృష్ణయ్య రాజీనామాను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైనా కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రభుత్వం అమలు చేయకపోవడం బీసీలకు తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. బీసీలు సంఘటితంగా ఉంటే కుండా రాజ్యాధికారాన్ని సాధించొచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. బీసీల హక్కుల కోసం పోస్టుకార్డ్ ఉద్యమాలు, నిరాహార దీక్షలు, ర్యాలీలు, మహాధర్నాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువైన వరంగల్ నుంచే ఈ ఉద్యమాన్ని ప్రారంభించి, రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో దారం జనార్దన్, యువజన అధ్యక్షులు ఏకాంబరం, చిరంజీవి, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు కత్తుల కవిత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య అధ్యక్షురాలు ఇమ్మడి ప్రసన్న, కురుమ సంఘం నాయకులు రాజు, సాయి నరేందర్, వడ్నాల నరేందర్, ధారబోయిన సతీశ్, శృంగారపు భాస్కరాచారి, వంగ మహేశ్, శేషు పాల్గొన్నారు.

నత్తనడకన ఉప్పల్ ఆర్వోబీ పనులు

రైల్వే లైన్‌పై జరుగుతున్న గర్డర్ పనులు

కమలాపూర్, సెప్టెంబర్ 26 : మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. పరకాల-హుజూరాబాద్ నాలుగు లైన్ల రహదారి కావడంతో కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, హనుమకొండ జిల్లాలకు రాకపోకలు పెరిగాయి. దీంతో 2018లో ఆర్వోబీ నిర్మాణం చేపట్టేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రైల్వేలైన్‌కు ఇరువైపులా బ్రిడ్జి పనులు పూర్తి చేసి రెండేళ్లు కావస్తున్నది. రైల్వే లైన్‌పై నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ డీ ఆకారంలో గర్డర్ నిర్మాణ పనులను ఆరు నెలలుగా చేస్తున్నాడు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బ్రిడ్జి నిర్మాణ పనులను పట్టించుకోకపోవడంతో ఆలస్యంగా జరుగుతున్నాయి. ఆరు నెలల్లో పూర్తి కావాల్సిన పనులు ఏడాదైనా అయ్యే ఆస్కారం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి పనులు వేగవంతం చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో గోల్డ్‌స్మిత్ ఆత్మహత్య

రామాచారి (ఫైల్)

పరకాల, సెప్టెంబర్ 26 : ఆర్థిక ఇబ్బందుతో గోల్డ్‌స్మిత్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలో జరిగింది. మృతుడి బంధువులు, పోలీసుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన కడార్ల రామాచారి (52) కూరగాయల మార్కెట్ వద్ద అన్నపూర్ణ జ్యువెలర్స్ షాపును నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో మానసిక వేదనకు గురై బుధవారం రాత్రి 10 గంటల వరకు షాపులోనే ఉన్నాడు. అతడి భార్య అన్నపూర్ణ షాపు వద్దకు వెళ్లగా, ఇక్కడే పడుకుంటానని చెప్పడంతో తిరిగి ఇంటికి వెళ్లిపోయింది. గురువారం ఉదయం ఇంటికి రాకపోవడంతో 10 గంటలకు షాపు వద్దకు వెళ్లి షట్టర్‌ను తట్టగా పలుకలేదు.అనుమానం వచ్చి షట్టర్ లేపి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించాడు. వెంటనే స్థానికులు కిందికి దించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. అతడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అన్నపూర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆరోగ్య సమస్యలతో వివాహిత..

ఊహ(ఫైల్)

శాయంపేట, సెప్టెంబర్ 26 : ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వివాహిత బొమ్మకంటి ఊహ(28) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ గురువారం తెలిపారు. గట్లకానిపర్తి గ్రామానికి చెందిన సురేశ్‌తో నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన ఊహకు వివాహం జరిగింది. వీరికి బాబు, పాప ఉన్నారు. కొంత కాలంగా ఊహ న్యూరో సమస్యతో బాధపడుతున్నట్లు చెప్పారు. దీంతో జీవితంపై విరక్తి చెందిన ఆమె ఈ నెల 25న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నది. మృతురాలి తల్లి ఇంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మద్యానికి బానిసై ఒకరు..

భీమదేవరపల్లి : మద్యానికి బానిసై గొల్లెన అశోక్(38) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ముల్కనూరులో జరిగింది. ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన అనూషతో 12 ఏళ్ల క్రితం అశోక్‌కు వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కూతురు ఉన్నారు. కొంతకాలంగా అశోక్ మద్యానికి బానిసయ్యాడు. భార్యాభర్తల మధ్య కలహాలు ఎక్కువవడంతో అనూష పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో అశోక్ జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

విషపురుగు కాటుతో వాచ్‌మెన్ మృతి

కమలాపూర్, సెప్టెంబర్ 26 : మండల కేంద్రంలోని రైస్‌మిల్ వాచ్‌మన్‌గా పనిచేస్తున్న చేపూరి కనకమల్లు(70) విషపురుగు కాటుతో మృతి చెందినట్లు సీఐ హరికృష్ణ గురువారం తెలిపారు. ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన ఆయనకు ఈ నెల 25న విషపురుగు కాటు వేయడంతో స్థానిక ప్రభుత్వ దవాఖానలో చికిత్స చేయించారు. నయం కాకపోవడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఐలయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

లేబర్ కోడ్ ప్రతుల దహనం

హసన్‌పర్తి, సెప్టెంబర్ 26 : కేంద్ర ప్రభుత్వ తీసుకొవచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ మండల కన్వీనర్ పుల్ల అశోక్ ఆధ్వర్యంలో హసన్‌పర్తిలో జీవో ప్రతులను దహనం చేశారు. 2019లో వేతనాల కోడ్, 2020లో ఐఆర్ కోడ్, ఓఎస్ కోడ్, సామాజిక భద్రతా కోడ్‌ను పార్లమెంట్ ఆమోదించిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
సయీమ్‌నగర్ శాఖ హనుమకొండ

అనుబంధం-2A (డిమాండ్ నోటీసు)

రుణగ్రహీత: శ్రీమతి తంగెళ్లపెల్లి పుష్పవతి, C/O. వెంకటేశ్వర్లు, ఇం.నెం.6-3-144, మచిల్లి బజార్, హనుమకొండ, తెలంగాణ-506001.
సహ-రుణగ్రహీత: శ్రీమతి తంగెళ్లపెల్లి క్రిష్ణవేణి తండ్రి వెంకటేశ్వర్లు, ఇం.నెం.6-3-144, మచిల్లి బజార్, హనుమకొండ, తెలంగాణ-506001.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

శ్రీమతి తంగెళ్లపెల్లి పుష్పవతి మరియు తంగెళ్లపెల్లి క్రిష్ణవేణి వారు కాలానుగతంగా మా కెనరా బ్యాంక్, సయీమ్‌నగర్ శాఖ, ఇం.నెం.2-1-583/1, రిలయన్స్ డిజిటల్ ఎదురుగా, సయీమ్‌నగర్, హనుమకొండ, తెలంగాణ-506009 నుండి దిగువ రుణాలు/రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు.

క్ర.సం.	లోన్ నెం.	లోన్ స్వభావం/పరిమితి	మంజూరు తేది	12-09-2024 నాటికి మొత్తం	వడ్డీ రేటు
1.	160001058432	హౌసింగ్ లోన్	06-09-2022	రూ. 32,92,680.27	11.51%
2.	164002811265	హోమ్‌లోన్ సెక్యూర్	11-11-2022	రూ. 2,46,212.68	11.86%

పై సదరు రుణం/రుణ సదుపాయాలు మా పేరున మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన సంబంధిత డాక్యుమెంట్ల రూపంలో దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించబడిన ఆస్తులు తనఖా ద్వారా తగు విధంగా సెక్యూర్ చేయబడినవి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున 09-09-2024న NPAగా బ్యాంక్ రుణాన్ని వర్గీకరించింది. అందువల్ల ఈ నోటీసు తేదీ 12.09.2024 నుండి అరవై రోజులలోగా జమ అయిన మరియు అప్పటి వరకు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో మొత్తం బకాయి రూ. 35,13,319.95/- (ముప్పై ఐదు లక్షల పదమూడు వేల మూడు వందల పందొమ్మిది రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ సబ్సెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఇందుమూలంగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. లేని యెడల సబ్సెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము.
మా ముందస్తు అనుమతి లేకుండా ఏ విధంగాను షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపుట నుండి ఇందుమూలముగా మీరు నిరోధింపబడుతున్నారు. అమలులో గల సబ్సెక్ట్ చట్టం మరియు/లేదా ఏదేని ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్ములను కోరడమైనది.
శాఖ రికార్డ్‌లో లభించే చివరిగా తెలిసిన మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా డిమాండ్ నోటీసు కూడా మీకు జారీ చేయబడింది.

షెడ్యూల్
తనఖా పెట్టిన /తాకట్టు పెట్టిన ఆస్తుల నిర్దిష్ట వివరాలు దిగువ తెలియజేయబడినవి.

క్ర.సం.	చర	టైటిల్ హోల్డర్ పేరు
1.	లేదు	NA
క్ర.సం.	స్థిర	టైటిల్ హోల్డర్ పేరు
1.	GWMC పరిధిలో, హనుమకొండ, బ్రాహ్మణవాడ వద్ద గల, ఇం.నెం.6-3-144లో 200.00 చ.గజాలు లేదా 167.22 చ.మీటర్లు మొత్తం విస్తీర్ణంలో భూమి మరియు భవనం కలిగిన ఆస్తి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: 12 అ.రోడ్, దక్షిణం: సారయ్య ఇల్లు, తూర్పు: సారయ్య మరియు ఇతరుల ఖాళీ ప్రదేశం, పడమర: ఎన్.హరి శంకర్ ఇం.నెం.6-3-143.	తంగెళ్లపెల్లి పుష్పవతి

తేది: 27-09-2024, ప్రదేశం: హనుమకొండ
అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
ఆత్మకూరు శాఖ హనుమకొండ

అనుబంధం-2A (డిమాండ్ నోటీసు)

రుణగ్రహీత: శ్రీ కుంబ సుదర్శన్ తండ్రి పాపయ్య, ఇం.నెం.3-352, పరకాల మండలం, వరంగల్, తెలంగాణ-506164.
హామీదారు: శ్రీ కుతూరు ప్రతాప్ రెడ్డి, ఇం.నెం.5-160, మెయిన్ రోడ్ పరకాల, పరకాల వరంగల్, తెలంగాణ-506164.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.
శ్రీ కుంబ సుదర్శన్ తండ్రి పాపయ్య వారు కాలానుగతంగా మా కెనరా బ్యాంక్, ఆత్మకూరు శాఖ